www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 4 జనవరి 2025

5

కోనసీమ

7 న 'కపిలేశ్వరపురం' మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

స్థానిక మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కె.రత్నకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఎంపిడిఒ తెలిపారు. సర్వసభ్య సమావేశంలో మండలంలోని పలు అభివృద్ధి పనులపై సమీక్ష జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి జడ్‌పిటిసి సభ్యులు, సభ్యులు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, డివిజనల్, మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఈ సందర్భంగా ఎంపిడిఒ రత్నకుమారి కోరారు.

జోరుగా కొబ్బరి ఎగుమతి

- తమిళనాడు,కర్ణాటకలో తగ్గిన దిగుబడి
- వెయ్యి కాయల ధర రూ.15 వేలు
- కురిడీ రూ.18,500 వరకూ పెరుగుదల
- ఉత్తరాదికి ఎగుమతులు పెరగడమే కారణం

ఎగుమతికి సిద్ధంగా ఉన్న కొబ్బరి కాయలు

ప్రజాశక్తి - రాజోలు

కొబ్బరి మార్కెట్‌కు పండుగ వెలుగులొచ్చాయి.గడచిన వారం రోజులుగా పచ్చికొబ్బరి, కురిడీ కొబ్బరి ధరలు క్రమేపీ పెరుగుతున్నాయి. దీంతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి కొబ్బరి ఎగుమతులు జోరందుకున్నాయి. ఉత్తరాదికి ఎగుమతులు పెరగడం.. తమిళనాడులో దిగుబడులు తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో 1.77 లక్షల ఎకరాల్లో కొబ్బరి సాగు చేస్తున్నారు. ఈ రెండు జిల్లాల మార్కెట్లలో కొబ్బరి లావాదేవీలు అంబాజీపేట మార్కెట్లో ధరల ఆధారంగా సాగుతుంటాయి. ప్రస్తుతం అంబాజీపేట మార్కెట్లో పచ్చి కొబ్బరి, వెయ్యికాయల కాయల ధర రూ.14,500 నుంచి రూ.15 వేలకు చేరింది.రెండేళ్ల కాలంలో కొబ్బరి ఒక ఏడాది సగటు ధర రూ.9 వేలు ఉండేది. అటువంటిది ఇప్పుడు రూ.14,500 నుంచి రూ.15 వేలు ఉండడం రైతులకు ఒక విధంగా ఊరటనిచ్చే అంశం.

రోజుకూ 60 నుంచి 100 లారీల ఎగుమతి

గతేడాది అక్టోబర్ నుంచి నవంబర్ వరకూ పచ్చికొబ్బరి వెయ్యి కాయల ధర రికార్డు స్థాయిలో రూ.18,500 వరకు పలికింది. తర్వాత ధర తగ్గినా రూ.14 వేల వద్ద స్థిరంగా ఉంది. వారం రోజుల నుంచి ధర పెరుగుతూ వస్తోంది. దీంతోపాటు కురిడీ కొబ్బరి ధరలు సైతం పెరుగుతున్నాయి. రెండు వారాల క్రితం పాత కాయలలో కురిడీ కొబ్బరి వేయింటికి గండేరా రూ.15 వేలు, గటగట రూ.13,500, కొత్త కాయలలో గండేరా రూ.14 వేలు, గటగట రూ.12,500 ఉండేవి. ఇప్పుడు వాటి ధరలు పెరిగాయి. ప్రస్తుత మార్కెట్లో పాత కురిడీ కొబ్బరి వెయ్యింటికి గండేరా రూ.17,500, గటగట రూ.16,000, కొత్త గండేరా రూ.16,800, గటగటా రూ.15,000 వరకూ పెరిగాయి. ఆయా రకాలకు రూ.రెండు వేల నుంచి రూ.2,500 వరకు పెరిగాయి. దీంతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి రోజుకు 60 నుంచి 100 లారీల వరకు కొబ్బరి ఎగుమతి అవుతోందని అంచనా.

వినియోగం పెరిగింది...!

సంక్రాంతికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాల్లో కొబ్బరి వినియోగం కొంత వరకూ పెరగడంతోపాటు స్థానికంగా దిగుబడి తగ్గడం కూడా ధర పెరుగుదలకు కారణం. ఈ సీజన్‌లో సగటు దిగుబడి ఎకరాకు 1,200 కాయలు కాగా, ప్రస్తుతం 400 కాయలు మాత్రమే దిగుబడిగా వస్తున్నాయి. తమిళనాడు, కర్ణాటకలో సైతం దిగుబడులు తగ్గడం కూడా రేటు పెరగడానికి కారణమైంది. మూడు నెలల నుంచి పచ్చికాయ ధర అధికంగా ఉండడం వల్ల కూడా కురిడీ కొబ్బరి ధర పెరుగుదలకు కారణమైంది. దిగుబడి తగ్గినా.. సంక్రాంతి సమయంలో కొబ్బరి ధరలు పెరగడం రైతులకు ఊరటనిచ్చే అంశంగా మారింది.

మున్సిపల్ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మున్సిపాలిటీలో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, క్లైమ్ స్కేల్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని నగర పంచాయతీ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం కోరింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివ ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని గతంలో 17 రోజుల సమ్మె లో భాగంగా చేసుకున్న ఒప్పందం మేరకు ప్రకారం ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు జీతాలు పెంచాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఐదేళ్ల పూర్తి అయినా ప్రతీ కార్మికుడిని రెగ్యులర్ చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నక్కా అరుణ్ కుమార్, గుత్తుల రమేష్, వంటపాటి వెంకటేశ్వర్లు, యల్లమెల్లి వెంకటరమణ. రుద్దరాజు అరుణ, కె.వెంకటశివ, కె.ఈశ్వర్, ఎం.జాన్, జె.సురేష్, ఎన్.బొజ్జమ్మ లతో పాటు పలువురు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రంగా లొల్ల లాకులు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

పర్యాటకులను ఆకర్షించేలా లలోకులను పర్యాటకంగా తీర్చిదిద్దుతామని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయన శుక్రవారం సాయంత్రం లొల్ల లాకులు వద్ద 11వ తేదీ నుండి మూడు రోజులపాటు జరిగే సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముందుగా నిర్వహించనున్న ట్రోఫీ పోటీల సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు పనులు పూర్తి చేయాలని సూచించారు. పోటీలలో పాల్గొనే వారికి వసతుల ఏర్పాటు, అలాగే సందర్శనకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేసి ఈ గోదావరి ట్రోఫీ పోటీలను కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఆత్రేయపురం వంతెన వద్ద పోటీలు నిర్వహించే ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు, ముళ్లపూడి భాస్కరరావు, చవల జగన్నాథం, అధికారులు తహశీల్దార్ టి.రాజేశ్వరరావు, ఎంపిడిఒ బికెఎస్-ఎస్. వెంకట రామన్, పంచాయతీ కార్యదర్శులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలి

ప్రజాశక్తి -మామిడికుదురు

రైతులు భూ సంబంధిత సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని మానేపల్లి నీటి సంఘం అధ్యక్షుడు మద్దాల తమ్మన్న అన్నారు. మాకనపాలెం లో శుక్రవారం సర్పంచ్ మద్దాల బాబురావు అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దార్ వైవి. సుబ్రహ్మణ్యారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతుల సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముందుగా రెవెన్యూ సదస్సును ఉద్దేశించి గ్రామంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్దాల ప్రభాకర్, ఎంపిటిసి సభ్యుడు వలవల సాయిబాబు, పంచాయతీ సెక్రటరీ కె. ప్రవీణ్., రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

మాకనపాలెం లో రెవెన్యూ సదస్సు అవగాహనా ర్యాలీ

హైవేపై ప్రమాద ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం మండలం కామనగరువు ఆమని ఆటోమొబైల్ ఎంటర్ ప్రైజెస్ వద్ద నేషనల్ హైవే మీద తరచూ ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా శుక్రవారం ఆ ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గ్రామ సర్పంచ్ నక్కా అరుణకుమారి భర్త చంద్రశేఖర్ అధికారులకు వివరించారు. ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాలను అరికట్టడానికి పరిష్కార మార్గాలను చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు, విశ్రాంత పంచాయతీ కార్యదర్శి రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల గురించి అధికారులకు వివరిస్తున్న చంద్రశేఖర్

దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి

- దళిత సంఘాల నేతల డిమాండ్
- దళిత యువకునిపై దాడికి ఖండన

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తాళ్ల పొలం గ్రామంలో దళిత యువకుడు పండు రమేష్ ను పంట పొలంలో పనిచేస్తుండగా దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కట్టా గోవిందు, అతని కుమారుడు రాజా, మేడిశెట్టి ఇజ్రాయిల్‌లు పండు రమేష్‌పై దాడి చేసి అతని బండిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారని, హత్య చేసేందుకు ప్రయత్నించారని వారు ఆరోపించారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుతో పాటు, హత్యాయత్నం కేసు (307 సెక్షన్) నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు రవ్వా భూషణం, ఖండవల్లి శ్రీని వాసరావులు, కాటే సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఒక దళిత యువకునిపై జరిగిన ఈ దాడిను ఖండిస్తున్నామన్నారు. ఈ దాడి వెనక వైసిపి నేతల హస్తం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ చేపట్టి తక్షణం నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం నియోజకవర్గ పరిధిలో ఉన్న దళిత సంఘాల నేతలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడినవి వినతి పత్రాన్ని రామచంద్రపురం డిఎస్‌పి కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాభూషణం, తరపట్ల ఆనందరావు, సత్తిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.



డిఎస్‌సి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న దళిత నాయకులు

శరవేగంగా హాస్టల్ ఆధునికీకరణ పనులు

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు బాలికల ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో ఆధునికీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల రాజోలు హాస్టల్‌ను ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ సందర్శించారు. హాస్టల్ విద్యార్థులు తమ సమస్యలను ఎంఎల్‌కు విన్నవించారు. దీంతో రాజోలుకు చెందిన ముదునూరి అక్కిరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ముదూనూరి లతేంద్రవర్మ తమ ట్రస్ట్ ద్వారా హాస్టల్ ఆధునికీకరణ పనులు చేస్తానని ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్‌కు మాట ఇచ్చారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం హాస్టల్‌లో ఆధునికీకరణ పనులు ప్రారంభించి వాటిని పూర్తి చేసేందుకు కషి చేస్తున్నారు. ఇందులో భాగంగా హాస్టల్ డార్మిటరీ రూమ్‌ల ఫ్లోరింగ్ దిగిపోవడంతో 4 డార్మిటరీ రూమ్‌లు, హాస్టల్ కారిడార్, బాత్‌రూంల పనులు చేస్తున్నట్లు లతేంద్రవర్మ తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనులు ప్రారంభించడంతో లతేంద్రవర్మను రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ అభినందించారు. హాస్టల్ వార్డెన్, విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

హాస్టల్ జరుగుతున్న ఆధునికీకరణ పనులు

దంత వైద్యురాలు హిమబిందు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని సామాజిక ప్రభుత్వ ఆస్పత్రిలో దంత వైద్యురాలు ఉండవిల్లి హిమబిందు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు కొనియాడారు. స్థానిక మండలంతో పాటుగా, ఆత్రేయపురం మండలంలోని పరిసర ప్రాంతాల వాసులకు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారు. దీంతో ఆమె ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యంతో పాటు ఆర్థికంగా వెసులు బాటు లభిస్తుందన్నారు. ఈ మేరకు మండలంలోని గుమ్మిలేరులో గ్రామస్తుల కోరిక మేరకు శుక్రవారం స్థానిక సబ్ సెంటర్ లో దంత వైద్యురాలు హిమబిందుకు సర్పంచ్ రాంబాబు పుష్ప గుచ్ఛం అందజేసి సత్కరించి, అభినందించారు.

మంత్రిపై ఆరోపణలకు ఖండన

ప్రజాశక్తి - రామచంద్రపురం

సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌పై మేడిశెట్టి ఇజ్రాయిల్ అనే వ్యక్తి చేస్తున్న అసత్య ప్రచారాలపై కూటమి నాయకులు ఖండించారు. శుక్రవారం రామచంద్రపురం లోని ఉమ్మడి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, , టేకిమూడి సత్యనారాయణ, పెంకే సాంబశివరావు, వీరభద్రరావు,, దంగేటి గౌరీ శంకర్, కోట తాతబ్బాయిలు తదితరులు మాట్లాడారు. టిడిపి సభ్యునిగా చెప్పుకుంటూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ వెసిపికి కోవర్టుగా ఇజ్రాయెల్ పనిచేస్తున్నారని ఆరోపించారు. మంత్రి సుభాష్‌పై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామచంద్రపురం నియోజవర్గంలో కుల మతాలకు అతీతంగా ఐక్యంగా, సామరస్యంగా ఉంటున్న ప్రజల్లో కులచిచ్చు పెడుతూ, పబ్బం గడుపుకుంటున్నాడని విమర్శించారు. కనీస విలువలు లేని మేడిశెట్టి ఇజ్రాయేల్ కు మంత్రి సుభాష్ ని విమర్శించే అర్హత, స్థాయి ఉందా అని ప్రశ్నించారు. తాళ్లపొలం గ్రామంలో దళితుడైన పండు రమేష్‌పై తీవ్రంగా దాడి చేసి కొట్టి, హత్యాయత్నానికి ప్రయత్నించి, అతని వాహనాన్ని తగలబెట్టిన దుండగులపై పోలీసులు తక్షణం చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కూటమి నాయకులు

అంగరలో ఒఎన్‌జిసి గ్యాస్ పైప్‌లైన్ లీక్

లీకేజీని అరికట్టిన సిబ్బంది

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర గ్రామంలో శుక్రవారం ఒఎన్‌జిసి గ్యాస్ పైప్‌లైన్ లీక్ అయ్యింది. దీంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందారు. ఒఎన్‌జిసి, ఫైర్ అధికారులు, సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం గ్రామంలో ఒఎన్‌జిసి డ్రిల్ పాయింట్ నుంచి వేరే చోటికి వెళ్లే పైప్ లైన్ నుంచి గ్యాస్ లీక్ అయింది. దానికి సంబంధించిన 4 చానల్స్‌ను మండపేట గ్యాస్ కలెక్టింగ్ స్టేషన్ నుంచి క్లోజ్ చేశారు. లీకైన గ్యాస్ ప్రెజర్ తగ్గించేందుకు ఫైర్ సిబ్బంది వాటర్ స్ప్రే చేయడంతో గ్యాస్ ప్రెజర్ జీరోకు తగ్గిందని మండపేట ఫైర్ ఆఫీసర్ హనుమంతరావు తెలిపారు. అధికారులు, సిబ్బంది, వెంటనే స్పందించి గ్యాస్ లీకేజ్‌ని అరికట్టడంతో ప్రమాదం తప్పిందన్నారు. అంగరలో ఒఎన్‌జిసి పాయింట్ వద్ద గ్యాస్ లీకేజ్ ఏర్పడినట్లు తెలియడంతో ఆ ప్రాంతాన్ని అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. ప్రమాద పరిస్థితికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలాన్ని తహశీల్దార్ పి.చిన్నారావు, మండపేట సిఐ దొరరాజు అంగర ఎస్ఐ రవికుమార్, ఇఒపిఆర్‌డి మోహన్, గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు తదితరులు, పరిశీలించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పుచ్చల శ్రీనివాస్, త్రిపుర శెట్టి నాని, రెవెన్యూ ,పోలీస్, పంచాయతీ, ఒఎన్‌జిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒఎన్‌జిసి సైట్ వద్ద మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలో అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన మంత సత్యనారాయణ మూర్తి, కామేశ్వరి కుటుంబ సభ్యులు అయినవిల్లి దర్శించికుని పూజలు నిర్వహించారు అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్య అన్నదాన నిధికి రూ.11,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

దాతలకు విఘ్నేశ్వస్వామి చిత్రపటం అందిస్తున్న ఆలయ అర్చకులు

కార్టూ'నిజం'

ఖైదీలతో కిక్కిరిసిన కారాగారం

విశాఖ కేంద్ర కారాగారం పరిమితి 914 మంది మాత్రమే. ప్రస్తుతం 2,078 మంది జైల్లో ఉన్నారు.

సావిత్రీబాయి ఫూలేకు ఘన నివాళి

అమలాపురం జడ్‌పి బాలిక హైస్కూల్లో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నాగవరలక్ష్మి

అమలాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటం కె.కృష్ణవేణి తదితరుల నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

భారతీయ సంఘ సంస్కర్త, దేశ తొలి ఉపాధ్యాయిని, నిమ్న వర్గాల అభ్యున్నతికి కషి చేసిన క్రాంతికారి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆమె చిత్రపటాలకు, విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అమలాపురం: అఖిల భారతీయ ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో అమలాపురంలో జడ్‌పి గర్ల్స్ హైస్కూల్ నందు సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్‌ఎం విజయ కుమారి సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలు మాల వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి టి. .నాగవరలక్ష్మి మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతి రోజునే ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని విద్యార్థులంతా సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా కార్యకర్త లావణ్య, దుర్గ, మహాలక్ష్మి, హనుమంతరావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం :** శ్రామిక మహిళా సిఐటియు ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. స్థానిక సిఐటియు ఆఫీసులో సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పించారు. శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కె.కృష్ణవేణి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యురాలు బి.వెంకటలక్ష్మి, ఎంసుభాషిని, భాస్కర్ రావు, పి.ఎస్తేర్ రాణి, జయలక్ష్మి, రత్నకుమారి, బి.ఈశ్వరి, పి.సీతారత్నం, బి.రాణి, డి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా సాధికారిత విభాగాధిపతి పి.శైలజ నేతృత్వంలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. అనంతరం మహిళా అధ్యాపకులను సత్కరిం చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.సాయిబాబు, వైస్ ప్రిన్సిపల్ పద్మనాభం, పిఆర్ఒ నల్లి రాజు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** దేశ మూల వాసులకు విద్య నేర్పిన చదువుల తల్లి సావిత్రీబాయి పూలే అని సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ కొనియాడారు. నగర పంచాయతి పరిధిలోని స్థానిక బళ్ళగేటు సెంటర్ లోని సిఐటియు కార్యాలయం లో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతిని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత సావిత్రీబాయి పూలే చిత్రపటానికి మహిళా సంఘం నాయకులు నిమ్మకాయలు ధనలక్ష్మి, ఎవి.రమణమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ సావిత్రీబాయి పూలేను ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ మాట్లాడుతూ నేడు దేశంలోనూ, రాష్ట్రంలోనూ మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారు దీనికి వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మేటి వీర రాఘవులు, నిమ్మకాయలు వెంకటేష్, అనుసూరి లక్ష్మణ రావు, లంకరాజు తదితరులు పాల్గొన్నారు. మహిళల విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే అని తహశీల్దార్ ఎంవిఎస్.సుబ్బలక్ష్మి పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు డాక్టర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వడ్డి నాగేశ్వరరావు అధ్యక్షతన సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొంకి రాజామణి, మెండి కమల, జనిపల్లి సత్యనారాయణ, కుంచే చిన్న బాబు, యలమంచిలి బాలరాజు, నందికి ధనరాజు, నేరేడుమిల్లి అబ్బులు ధోనిపాటి అంజనేయులు తో పాటు పలువురు పాల్గొన్నారు. **రామచంద్రపురం:** సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా నియోజకవర్గం మైనార్టీ బిసి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు ద్రాక్షారామ మసీదు సెంటర్ లో గల పూలే దంపతులు విగ్రహాలకు ప్రజా సంఘాలు నాయకులు కొల్లపు కామేశ్వరరావు, వెంటపల్లి బీమ శంకరం, బి.సిద్ధు, నూకల బలరాం, బైలపూడి రామకృష్ణ, వేమవరపు రాంబాబు, పి.భీమశంకరం, తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే జయంతి రోజున టీచర్స్ డే గా జరపాలని, భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. పూలే దంపతులు ఫొటోలు ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జి. సూరిబాబు, బి.స్వామి, ఎస్.శివయ్య, ఎం.శ్రీనివాస్, ఎస్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో సిఐటియు ఆధ్వర్యంలో సావిత్రీ బాయి పూలే జయంతి

ద్రాక్షారామంలో సావిత్రీబాయి పూలే జయంతి

నేరాలు ఘోరాలు

దాడి ఘటనలో ముగ్గురిపై కేసు

ప్రజాశక్తి - రామచంద్రపురం

దళిత యువకునిపై దాడి ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు శుక్రవారం ద్రాక్షారామం ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు. వివరాలు ఇవి.. తాటిపల్లి గ్రామానికి చెందిన రమేష్ వ్యవసాయ పనులు నిమిత్తం కట్ట గోవిందు పొలం సరిహద్దులో ఉన్న సమయంలో కట్టా గోవిందు, కట్టా రాజా, మేడిశెట్టి ఇజ్రాయిల్ అను వ్యక్తులు దాడి చేసి అతని మోటార్ సైకిల్ పై పెట్రోల్ పోసి నిప్పంటి నచ్చినట్లు ఎస్ఐ వివరించారు. .ఈ సంఘటన లో బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని దీనిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి ఇన్‌ఛార్జి డిఎస్‌పి టిఎస్ఆర్‌కె. ప్రసాద్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి గైట్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మరణించాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడుకు చెందిన మంగం భరత్ చంద్ర(29), గొల్లపల్లి నాగేంద్ర బైకుపై శుక్రవారం ఉదయం కాకినాడ నుంచి తొర్రేడు వెళ్తున్నారు. గైట్ ఇంజినీరింగ్ కళాశాల సమీపానికి చేరుకునే సరికి ఎదురగా వస్తున్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో భరత్ చంద్ర అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన నాగేంద్రను 108లో రాజమహేంద్రరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

కత్తితో బెదిరించి దోపిడీ చేసిన వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి-పిఠాపురం

కత్తితో చంపుతామని బెదిరించి దోపిడీకి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ నెల 2న మధ్యాహ్నం ఉప్పాడ రైల్వే గేట్ దగ్గర పూర్ణా అన్నపూర్ణ థియేటర్ రోడ్డు సందులో లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన బి.వెంకటరమణను ఇద్దరు వ్యక్తులు బైకుపై వచ్చి కత్తితో చంపుతామని బెదిరించి ఆయన వద్ద నుంచి ఒక బంగారం గొలుసు, రూ.500 బలవంతంగా లాక్కుని పరారయ్యారు. దీనిపై అందిన ఫిర్యాదుపై ఎస్ఐ మణికుమార్, సిబ్బంది స్థానిక రథాలపేటకు చెందిన పి.గంగాధర్, మంగితుర్తి గ్రామానికి చెందిన డి.ఆనంద్‌లను అరెస్టు చేసి వారి వద్ద నుండి బంగారం గొలుసు రికవరీ చేశామని, కత్తిని, బైకును స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ ఐ మణికుమార్, సిబ్బంది ఉన్నారు.

గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని చందుర్తిలో పుష్కర కాలువ నుంచి ఇంటి పునాది లోనికి అని అక్రమంగా తరలిస్తున్న రెండు గ్రావెల్ ట్రాక్టర్లను శుక్రవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు.

సారా బట్టీలపై ఎక్సైజ్ దాడులు

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని లచ్చిరెడ్డిపాలెంలో కాకినాడ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశాలతో తుని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వై.పట్టాభి చౌదరి తన సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో సారా తయారీకి ఉపయోగపడే 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ దొరరాజు

అశ్లీల నృత్యాల కేసులో 13మంది అరెస్ట్

ప్రజాశక్తి- మండపేట

మండపేటలో అశ్లీల నృత్య ప్రదర్శన కేసులో 13 మందిని అరెస్టు చేశామని మండపేట టౌన్ ఇన్‌ఛార్జి సిఐ పి.దొరరాజు తెలిపారు. మండపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో టౌన్ ఎస్ఐ హరికోటిశాస్త్రితో కలిసి శుక్రవారం రాత్రి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నెల 31వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో స్థానిక గొల్లపుంత రోడ్డులోని ఆర్ఆర్ ఓం సిటీ లేఔట్‌లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అశ్లీల నృత్య ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 2న తమకు అందిన విశ్వసనీయ సమాచారం, వీడియోల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు సాగించామన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు వేల్పుల ముత్తు, దొమ్మేటి శంకర్రావు, తోట వీరవెంకటసత్యనారాయణ, కొప్పిశెట్టి కిరణ్‌కుమార్, నాగల దుర్గారావు, కొత్తపల్లి కళ్యాణ్‌కుమార్, పెనుమర్తి విజయసత్యఆనందచౌదరి, మెర్ల వెంకటేశ్వరరావు, చెల్లి మురళీబాబు, యర్రంశెట్టి సర్వేష్‌లను అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు హిజ్రాలను సైతం అరెస్టు చేసినట్లు చెప్పారు. వీరికి కోర్టులో హాజరుపరుస్తామన్నారు. ఈ కేసులో కొమ్ము రాంబాబు, పాలచర్ల శ్రీ హరిలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -దేవరపల్లి

బందపురం హైవే వద్ద డివైడర్‌ను ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కం సుశీల్‌తేజస్ తన స్నేహితుడు పొట్రూ లోకేష్‌తో కలిసి మోటార్ వాహనంపై విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్నారు. వేగంగా నడపడంతో బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో జక్కం సుశీల్‌తేజస్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు

మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

జిల్లా స్థాయికి ఎంపికైన ప్రదర్శనలతో రామచంద్రపురంలోని శ్రీ వివేకానంద విద్యార్థులు

ప్రజాశక్తి - యంత్రాంగం

మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనల్లో పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయా పాఠశాలల యాజమాన్యాలు శుక్రవారం అభినందించాయి.

రామచంద్రపురం: పట్టణంలోని రత్నంపేటలో గల వివేకానంద పాఠశాల విద్యార్థులు శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వివేకానంద పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుల విశేష కృషితో మూడు విభాగాల పోటీలలో విజేతలుగా నిలిచారు. వ్యక్తిగత విభాగంలో ఉపాధ్యాయుడు రాజీవ్ ఆధ్వర్యంలో విద్యార్థి పి.సత్య సంజయ్ భరత్(9వ తరగతి) మండల స్థాయిలో మొదటి స్థానం గెలుచుకుని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాడు. ఉపాధ్యాయ విభాగంలో ఎం.జయ ప్రియ, మండల స్థాయి లో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యింది. ఈనెల 4న పి.గన్నవరంలో నిర్వహించే జిల్లా విద్యా వైజ్ఞాణిక ప్రదర్శనలో వీటిని ప్రదర్శిస్తారు మొత్తం అయిదు స్థానాలలో రెండు ప్రథమ స్థానాలను గెలుచుకోవడం పట్ల శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి ప్రదర్శనలో విజయం సాధించాలని పాఠశాల యాజమాన్యం ఛైర్మన్ సిహెచ్.వెంకటేశ్వరరావు, డైరెక్టర్ బిఎఎస్.సరోజినీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్.శైలూష, అడ్మిన్ వెంకట్ నవీన తేజ విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. **ఆలమూరు:** విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీసిద్ధార్థ స్కూలు విద్యార్థులు ప్రతిభ కనబరిచారని మండల కేంద్రంలో స్కూల్ అధినేత కె.ముల్లారావు శుక్రవారం విలేకరులకు తెలిపారు. స్థానిక బొబ్బ జయశ్రీ జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో స్థానికంగా ఉన్న 30 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు పాల్గొన్నాయని అన్నారు. వాటిలో తమ సిద్ధార్థ విద్యార్థులైన పి.శ్రీకేష్, ఎస్.ఆశిష్ 7 తరగతి విద్య నభ్యసిస్తున్నారని అన్నారు. అలాగే వైజ్ఞానిక ప్రదర్శనలో ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ ప్రదర్శనకు మండల స్థాయిలో ప్రథమ బహుమతి లభించిందన్నారు. డిఇఒ షేక్ సలీం భాషా చేతుల మీదుగా ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకున్నారు. ఈ విజయం పట్ల పాఠశాల డైరెక్టర్ ముల్లారావు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ మన పాఠశాల విద్యార్థులు మం డల స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమని అన్నారు. వాళ్లని అభినందిస్తూ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కూడా అద్భుత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఏ.ఇందిరా నిర్మల, ఆర్.గుణశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అంబాజీపేట:** అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు అనే ప్రాజెక్టు అంబాజీపేట మండలం స్థాయిలో ప్రథమ బహుమతి పొందిందని గంగలకుర్రు అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జిహెచ్.రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భం గా పాఠశాలలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో హెచ్ఎం మాట్లాడుతూ గురువారం మండలస్థాయిలో పుల్లేటికుర్రు హైస్కూల్లో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని చొల్లంగి జాహ్నవి శివ దుర్గ ఇండివిడ్యువల్‌గా అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు అనే ప్రాజెక్టును తయారు చేసి ప్రదర్శించిందన్నారు. అంతరిక్ష ఆధారిత సౌర విద్యుత్తు (ఎస్‌బిఎస్‌పి) అనేది అంతరిక్షంలో సౌర ఫలకాలను ఉంచి, సూర్యుని నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేసి, దానిని భూమికి పంపించే విధానమే ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశంగా విద్యార్థిని జాహ్నవి శివదుర్గ రూపకల్పన చేసిందన్నారు.. తమ పాఠశాల విద్యార్థిని శనివారం నాడు పి.గన్నవరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల హెచ్ఎం రాజశేఖర్ తెలిపారు. అనంతరం ప్రశంసాపత్రం, మెమోంటోలను విద్యార్థి జాహ్నవి శివదుర్గకు హెచ్ఎం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన చొల్లంగి జాహ్నవి శివదుర్గను సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపిటిసి విత్తనాల భవాని శేఖర్, ఉప సర్పంచ్ బంధన రాంబాబు, గ్రామ పెద్దలు ఎంఎం శెట్టి , ఎంఇఒ-1 కాండ్రేగుల వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్ ఉపాధ్యాయులు అభినందించారు.

గంగలకుర్రు అగ్రహారం విద్యార్థినికి అభినందన

ఆలమూరులో విజేతలను అభినందిస్తున్న సిద్ధార్థ స్కూల్ డైరెక్టర్ ముల్లారావు

డీలర్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కొత్తపేట

డివిజన్ పరిధిలో 61 రేషన్ డీలర్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆర్‌డిఒ పి.శ్రీకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ డీలరు రాజీనామా లేదామరణము వలన ఇప్పటివరకు గుర్తించిన 38 ఖాళీలను, రేషను కార్డుల సర్దుబాటు వలన కొత్తగా ఏర్పడిన 23 ఖాళీలను వెరసి మొత్తం 61 రేషన్ దుకాణములకు శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించుటకు శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారన్నారు.. డీలర్ల ఎంపిక రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థుల నోటిఫికేషన్ లో పొందుపరచిన నిబంధనలకు లోబడి తమ దరఖాస్తులను కొత్తపేట ఆర్‌డిఒ కార్యాలయం నందు నేరుగా లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా కాని జనవరి 3 నుంచి10 తేదీ సాయంత్రం 5 గంటలలోపు అందజేయాలన్నారు. నోటిఫికేషన్ వివరాలు, దరఖాస్తు కావలసిన వారు సంబంధిత తహశీల్దారు వారి కార్యాలయంలో లేదా కొత్తపేట ఆర్‌డిఒ కార్యాలయం గానీ, కార్యాలయపు పని వేళలలో పొందవచ్చునని ఆర్‌డిఒ తెలిపారు.

ఐ లవ్ ఆత్రేయపురం బోర్డు ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురం గ్రామంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద గల చెరువు గట్టు పార్కులో మండపాక సింహాచలం డ్రాయింగ్ మాష్టారు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన 'ఐ లవ్ ఆత్రేయపురం' ఎల్ఇడి లైటింగ్ బోర్డును కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డ్రాయింగ్ మాష్టారు కుటుంబ సభ్యులు ఎంఎల్ఎను దుశ్శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహారావు,ముదునూరి వెంకటరాజు, పిఎస్.రాజు, గాదిరాజు ప్రసాద్‌రాజు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

సీనియర్ ఇంటర్ నుంచి పిజి వరకు చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన పేద ప్రతిభావంతులైన కాపు విద్యార్థులు ప్రతిభా పురస్కారానికి ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని రాజోలు తాలూకా తెలగా ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు పేర్కొన్నారు మామిడికుదురులో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న శివకోటి లో మంగిన గంగయ్య తెలగాకాపు కళ్యాణ మండపము నందు నిర్వహించే సమావేశములో తులసి సీడ్స్ అధినేత రామచంద్ర ప్రభు గుంటూరు వారి ఆర్థిక సౌజన్యముతో పురస్కారాలు అందజేస్తారన్నారు 80 శాతం పైబడి మార్కులు పొందిన మామిడికుదురు మండల పరిధిలో పేద ప్రతిభావంతులైన కాపు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు దరఖాస్తుతో పాటు, సర్టిఫికెట్ జిరాక్స్ జత చేసి ఈనెల 10లోగా మండల కార్యవర్గమునకు అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు9553450909, 9000299980 నంబర్లను సంప్రదించాలన్నారు సమావేశంలో జి.లక్ష్మీనారాయణ, బి.నాగేశ్వరరావు, మాగాపు దుర్గారావు, వైవి.సత్యనారాయణ, వై.భీష్మ శ్రీ, ఎంవిఆర్.నాయుడు, వై.నాగేశ్వరరావు, వై. పల్లంరాజు పాల్గొన్నారు.

రెడ్డిపల్లి లో కార్యదర్శిలను సన్మానిస్తున్న ప్రవీణ్ తదితరులు

కార్యదర్శులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన స్వాతి, నూతన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన బొర్ర ఆది శంకరంలను సర్పంచ్ కరాటం ప్రసన్న ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవా రత్న కరాటం ప్రవీణ్, మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కర్ రావు, నీటి సంఘం డైరెక్టర్ కొలిశెట్టి జయప్రకాష్, రాజులపూడి మహేష్, గుర్రం దర్శిరాజు, జి. పార్థు, నల్ల సతీష్, గంధం దొరబాబు, రేలంగి జ్యోతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడికి మొక్క అందజేస్తున్న ఎంఎల్ఎ బండారు

మంత్రులకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - కొత్తపేట

ముమ్మిడివరం నియోజకవర్గంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలకు కొత్తపేట కాపు కల్యాణ మండపం వద్ద ఎంఎల్ఎ బండారు సత్యానందరావు శుక్రవారం ఘన స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి, చిలువూరి సతీష్ రాజు, కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, ధరణాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, వీళ్ళ మారుతీ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎంఎల్ఎ బండారు

కూటమి ప్రభుత్వం చొరవతో ముమ్మిడివరం నియోజకవర్గం కొరంగిలో జరిగిన ఒఎన్‌జిసి ద్వారా మత్స్యకార కుటుంబాలకు నష్ట పరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం తాళ్లరేవులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, సహచర ఎంఎల్ఎ లతో కలిసి పాల్గొన్న కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొన్నారు.

పాఠశాలల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి - కె.గంగవరం

కె.గంగవరం మండలం లో ఉన్న 62 ప్రయిమరీ పాఠశాలలు, నాలుగు యుపి పాఠశాలలు, 10 హైస్కూళ్లు మొత్తం 76 పాఠశాల ల ప్రధానోపాధ్యాయులకు, స్కూల్ కమిటీ ఛైర్మన్ లకు మండలం స్థాయిలో పాఠశాల నిర్వహణ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీల పాత్ర, ప్రాధాన్యత అనే అంశం పై ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం లో మేనేజ్ మెంట్ కమిటీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. సీనియర్ ఉపాధ్యాయులైన ఎం.పుల్లయ్య, నాగేశ్వరరావు, యుగంధరరెడ్డి, వర్మ, ఎంఇఒ ఎ.నాగరాజు, చోడిశెట్టి ఆంజనేయులు ఆధ్వర్యంలో కె.గంగవరం హైస్కూల్లో జరిగిన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కమ్యూనిటీ మొబైలెజేషన్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం ఈ శిక్షణ కార్యక్రమం సందర్శించి ఉపాధ్యాయు లకు, ఎస్ఎంసి ఛైర్మన్ లకు పలు సూచనలు ఇచ్చారు.

హాజరైన హెచ్ఎంలు, ఎస్ఎంసి ఛైర్మన్‌లు

విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న కిమ్స్ వైద్యులు

24 మందికి దంత పరీక్షలు

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు హైస్కూల్లో 24 మంది టెన్త్ విద్యార్థులకు అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం కిమ్స్ కమ్యూనిటీ డెంటిషన్స్ డాక్టర్ సింధూర, డాక్టర్ వి.సంయుక్త పద్మరాణి దంత సంరక్షణ పరీక్షలు నిర్వహించారు. పాల, వంకర దంతాలు, పిప్పళ్లను షేరింగ్ చేసి కిమ్స్ హాస్పటల్ కు రిఫర్ చేసినట్లు అంబాజీపేట పిహెచ్‌సి సిహెచ్ఒ బి. అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో ఎహెచ్ అన్నాజీ, ఎంపిహెచ్‌ఎ జివికె.ప్రసాద్, ఎమ్ఎల్‌హెచ్ పి, సిఐఎఫ్ఒ ఎఎన్ఎం నాగలక్ష్మి, ఆశా వర్కర్లు సేవలందించారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం వై.ఝాన్సీ నాగజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సిసి కెమెరాలతో నిఘా

ప్రజాశక్తి - అల్లవరం

మండల పరిధి లోని చోరీల నియంత్రణ, నేరాలకు అడ్డుకట్ట వేయటానికి సిసి కెమెరా లతో నిఘా ఏర్పాటు చేసినట్లు అల్లవరం ఎస్ఐ హరీష్ కుమార్ శుక్రవారం తెలిపారు. దేవగుప్తం, డి.రావులపాలెం, బెండమూరలంకలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, అలాగే గుడ్డివాని చింత సెంటర్, అల్లవరం సెంటర్, కోడూరుపాడు తదితర సెంటర్లలోసిసి కెమెరాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పట్టా భూముల సమస్య పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు

రైతు కూలీ సంఘం నాయకుల ఆందోళన

మండలంలోని బడు గువానిలంకలో దీర్ఘకాలికంగా ఉన్న 110 పట్టా భూముల సమస్య వెంటనే పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సదస్సుకు ప్రదర్శనగా వచ్చి శుక్రవారం అధికారులను వారు దిగ్బంధించారు. మా సమస్యలు పరిష్కరించే వరకు కదిలేది లేదంటూ అధికారులను చుట్టుముట్టి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విచ్చేసిన సంఘం జిల్లా అధ్యక్షులు జనుపల్లి సత్తిబాబు మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పట్టాదారులు పేర్లను అడంగల్ లో నమోదు చేయకపోవడం వల్ల అసైన్డ్ రైతులు, రైతు భరోసా, వరద నష్ట పరిహారం, రైతు రుణమాఫీ, ఇంకా అనేక విధాలుగా నష్టపోతు న్నార న్నారు. వారి పేర్లను అడంగల్ లో నమోదు చేయడానికి అధికారులకు అభ్యంతరమేమిటని ప్రశ్నించారు. దీంతో తహశీల్దార్ కెజె.ప్రకాష్‌బాబు స్పందించి మీ సమస్యను పరిష్కారానికి 20వ తారీకు నుంచి ఫీల్డ్‌లో సర్వే నిర్వహించి, ఆన్లైన్లో పేర్లు నమోదు స్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఒదోళన విరమిం చారు. అనంతరం 40 అర్జీలను అసైన్డ్ రైతులు దగ్గరనుంచి తహ శీల్దార్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తుళ్లూ రు ప్రేమానందం, రంప జాను, ఉండ్రాసపు ప్రసాద్, ఉండ్రాసపు అబ్బులు, ఉండ్రాసపు యోహాను, గరికమిల్లి చినసుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

వితంతువులకు చీరలు, దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

'రైజింగ్ హోప్ ఫౌండేషన్' విజయ హాస్పిటల్ ఆధ్వర్యంలో వితంతువులకు శుక్రవారం చీరలు, దుప్పట్లు పంపిణి చేశారు. అయినాపురం పంచాయతి పరిధిలోని కోమటి చెరువు 'జాన్ మెమోరియల్ చర్చి లో క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మెల్లం దుర్గాప్రసాద్ అధ్యక్షతన కొంకాపల్లి-మున్సిపల్ హైస్కూల్ ప్రాంతానికి చెందిన విజయ ఆసుపత్రి సౌజన్యంతో గ్రామానికి చెందిన 35 మంది 'వితంతువులకు 'చీరలు, దుప్పట్లు అందజేశారు. సహకారం అందించిన పాస్టర్, పెద్దలను పలువురు అభినందించారు. కార్యక్రమం డాక్టర్.గంటా అంబేద్కర్ రతన్ బెనర్జీ, పాస్టర్ వి.సువర్ణరాజు, పాస్టరమ్మ డి.అన్నామణి, ఎం.రత్నం, సంఘపెద్ద జి.సుధాకర్, విజయ ఆసుపత్రి సిబ్బంది లోవరాజు, నివాస్, ప్రసాద్, సిద్ధు లతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'రైజింగ్ హోప్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్ల పంపిణీ

నీలగిరిపేటలో నేత్రదానం

ప్రజాశక్తి - కె.గంగవరం

పుల్లయ్య(ఫైల్)

మండలంలో కూళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని నీలగిరి పేట లో ఏడిద పుల్లయ్య (70) అనారోగ్యం కారణంతో శుక్రవారం మరణించాడు. అనంతరం కుటుంబ సభ్యులు అంగీకారం తో నేత్ర దానం చేశారు. ఈ మేరకు కాకినాడ బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ సిబ్బంది వచ్చి మృతుడు పుల్లయ్య నేత్రాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు వెంకట రమణ, వెంకట రామకృష్ణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయనున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. 5,425 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నామన్నారు. శనివారం స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులు సమక్షంలో దీన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
O.S. 92/2023

Between:
1) Chowdari Rajesh and another. .....Plaintiffs.
And:
1) Chowdari Adinarayana and 5 others. ...Defendants.
To,
D4) Chowdari Syamalarao, S/o late Narasimhappadu, Flat No: 303, Madhuravanam Apartments, Near Car Shed, Madhurawada, Visakhapatnam Town and District.
D5) Chowdari Venkata Satyanarayana, S/o late Narasimhappadu, C/o Door No: 3-20-4, Ramamohanraja Nagar, NR Kota, Kakinada, East Godavari District.

NOTICE

Please take notice that the above suit filed by the plaintiff against you for specific performance of agreement of sale, which stands posted to **27-01-2025** for your appearance and notice to you. So you pleased attend on the said date at about **10-30 A.M.,** before the above court by personally or through your agent, otherwise the matter will be decided in your absence.

CHIGURUPALLI RAMA MOHAN
ADVOCATE,
SRIKAKULAM, CELL: 9440116221.

In the Court of the IInd Additional Junior Civil Judge at Kakinada
O.S. No.429/2020

Beetween :-
Canara Bank (Previously Syndicate Bank) Rep. by.itsSenior Branch Manager, Dairy farm centre, Branch, Kakinada ...Plaintiff
and
Narla Srihari and another ... **Defendants**
To
D1) Narla Srihari S/o. (Late) Adhinarayana,R/o. D.No.6-238/1, Income Tax Colony, Sarpavaram, Kakinada, Kakinada Dist.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని సార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-01-2025** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆ రోజు ఉదయం గం॥**10:30** ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
V. Venkata Ramana Murthy
Advocate, Kakinada
Cell : 9866033899

IN THE COURT OF THE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE:KAKINADA
O.S. 390/2022

Between:
State Bank of India, Matam Center Branch, Samalkot represented by its Branch Manager ...Plaintiff
And
1. Gampala Lakshmi Narayana
2. Chilaka Raju ...Defendants
D2.Chilaka Raju, S/o Anjaneyulu, Hindu, Business, D.No.5-4-3, Agraharam, Pithapuram, East Godavari District.
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.24-01-2025** వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10.30** ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao
అడ్వకేట్, కాకినాడ సెల్ 9866211196

దస్తావేజు పోయినవి

మా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, శ్రీనివాస నగర్, అంబేద్కర్ స్ట్రీట్, డో.నెం.2-11రు కాపురస్తులు దేరెడ్డి చంద్రశేకర్ గారి భార్య **దేరెడ్డి వెంకట లీలావతి** గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా,
మా క్లయింటు ది.27-02-2013వ తేదీన కాకినాడ అర్బన్, రామకృష్ణారావుపేట నివాసితులు చిన్నపల్లి నరసింహారెడ్డి గారి భార్య చిన్నపల్లి తలుపులమ్మ గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం.**1869/2013** (SRO కాకినాడ)ను జిరాక్స్ నిమిత్తం ది.**01-01-2025**వ సం॥రం తేదీన మా క్లయింటు ప్లాస్టిక్ సంచిలో ఉంచుకొని వారి ఇంటి నుండి ఇంద్రపాలెం గ్రామం, ఇంద్రపాలెం బ్రిడ్జి దగ్గర గల నెట్ & నెట్ జిరాక్స్ షాపు దగ్గరికి వచ్చి చూసుకొనగా సదరు దస్తావేజు కనిపించలేదు.
కావున ఎవరికైనా ఈ దస్తావేజు దొరికిన యెడల నాకు గాని, మా క్లయింటుకు గాని అందజేయగలరు. అందజేసిన వారికి తగిన పారితోషకం యివ్వబడును.
గెద్దాడ వెంకట దుర్గా ప్రసాద్
అడ్వకేట్-నోటరీ, డో.నెం.65-1-6/1
నరసన్న నగర్, కాకినాడ-3, సెల్: 9440314677

IN THE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE :KAKINADA
O.S. NO. 1248/2019

Between:-
Dadala China Satyanarayana, ...Plaintiff
And
1. Mortha Abbulu,and another ...Defendants
1. Mortha Abbulu, S/o Narasimhulu, Hindu, HC Quarter No.60, 3rd APSP, Kakinada, East Godavari District.
2. Mortha Ramadevi, W/o Abbulu, Hindu, HC Quarter No.60, 3rd APSP, Kakinada, East Godavari District
పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాద్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.07-02-2025** వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥**10.30**ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై దావా పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
K.V.S.V.Lakshmaji Rao
అడ్వకేట్, కాకినాడ సెల్:9866211196

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) వారి కోర్టు కొవ్వూరు
I.A.327/2022 in O.S.340/2022

బిట్వీన్:-
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచి, కొవ్వూరు, రి॥ప్ర॥ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ **...పిటీషనర్/వాది**
Vs
1. శ్రీ కుసుమే నరశింహమూర్తి (died)
2. శ్రీ కుసుమే సరితా మార్గరేట్
3. కుమారి కుసుమే మహిమాషోలమిత్ **...రెస్పాండెంట్స్/ప్రతివాదులు**
1. శ్రీమతి కుసుమే సరితా మార్గరెట్,W/o. late నరశింహమూర్తి, డో.నెం. 13-7-11/1, 9వ వార్డు, కొత్తపేట, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
2. కుమారి కుసుమే మహిమాషోలమిత్, D/o. late నరశింహమూర్తి, డో.నెం. 13-7-11/1, 9వ వార్డు, కొత్తపేట, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా.
1,2, రెస్పాండెంట్స్/ప్రతివాదులు
పై నెంబరు గ్రంథములో ప్రతివాద్దుకి మరియు పిటిషనులో రెస్పాండెంట్కు ఎన్నిమార్లు సమన్లు జారీ చేసిననూ ఉద్దేశ్యపూర్వకముగా Return చేయు చున్నందున Substitute Service గా అమలుకు శ్రీ కోర్టు వారి ఆర్డర్స్ ప్రకారం **ది.10-01-2025** తేదీన ఉదయం **10.30**ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై దావాలో/పిటిషన్‌లో మా ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల సదరు దావా మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
M.V.S.RAMA RAO
Advocate & Nomary
Place: Kovvur Kovvur
26-12-2024 Cell:9701707620